తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
7 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 171
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం

తరంగాలు హైదరాబాద్,

గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ

-మిగతా 2 లో

## పోలీస్ శాఖ పై రేవంత్ సర్కార్
# వరాల జల్లు




**పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు**

- అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి
- హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తరంగాలు హైదరాబాద్,

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న

-మిగతా 2 లో



## ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు

-మిగతా 2 లో



## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

- కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది
- తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్


హైదరాబాద్,

కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ

-మిగతా 2 లో

## డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు

### డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన



న్యూఢిల్లీ,

అంతర్జాతీయ వ్యాపారంలో డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. డాలర్ స్థానంలో వేరే కరెన్సీని

-మిగతా 2 లో




## ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

- దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్..
- 15 రోజుల్లో 150 మంది మృత్యువాత
- చికిత్సలేక ఇళ్లలోనే చనిపోతున్న జనాలు

న్యూఢిల్లీ, తరంగాలు

ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది. ఈ అంతుచిక్కని వ్యాధి

-మిగతా 2 లో



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

- తెలుగు రాష్ట్రాల్లో ప్రభావం చూపే అవకాశం
- పలు ప్రాంతాల్లో జోరు వానలకు అవకాశం
- డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా

తరంగాలు హైదరాబాద్,

దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుపాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడించింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ

-మిగతా 2 లో

## విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే
# ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

- దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం
- దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం
- అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, తరంగాలు

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా

-మిగతా 2 లో





## నేటి నుంచే సిఎం కప్ - 2024 ప్రారంభం

-గ్రామస్థాయి పోటీలు డిసెంబర్ 7 నుంచి 8వ తేదీలో

-జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 16 నుంచి 21 వరకు

హైదరాబాద్, తరంగాలు

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సి.ఎం. కప్ - 2024 రాష్ట్రములో నిర్వహిస్తున్నామని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే.

-మిగతా 2 లో

# పోలీస్ శాఖ పై రేవంత్ సర్కార్ వరాల జల్లు..

(మొదటి తరువాయి)

విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హెూం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హెూం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హెూం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హెూంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

# విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

(మొదటి తరువాయి)

వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది" అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ొ% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది" అని కేటీఆర్ తెలిపారు. "ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హెూదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి" అని కేటీఆర్ అన్నారు. "రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసిఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా%ొ% కాంగ్రెస్ తల్లి విగ్రహమా%ొ% చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చాయా?

# ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

(మొదటి తరువాయి)

కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహెూమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు



తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడించారు. చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

(మొదటి తరువాయి)

జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది

## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

(మొదటి తరువాయి)

భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు..

## ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

(మొదటి తరువాయి)

చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరపున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

## డాలర్ స్థానంలో వేరే కరెన్సీనిఉపయోగించే దేశాలపై పన్నులు

(మొదటి తరువాయి)

ఉపయోగించే దేశాలపై పన్నులు పెంచుతామని చెప్పారు. అమెరికాకు ఆ దేశాలు ఉత్పత్తి చేసే వస్తువులపై పన్నులు 100 శాతం పెంచుతామని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటామని, డాలర్‌కు దూరంగా జరిగే దేశాలకు అమెరికా ఆర్థిక వ్యవస్థలో చోటుండదని హెచ్చరించారు. అమెరికాకు ఎగుమతుల విషయం మర్చిపోవాల్సి వస్తుందని వివరించారు. అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీ వాడాలని నిర్ణయించాయి. దీనివల్ల స్థానిక కరెన్సీ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డాయి. ఈ సమావేశంలో ఈజిప్ట్, ఇరాన్, యూఏఈ ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపాయి. ఓ డిక్లరేషన్‌పై బ్రిక్స్ దేశాలు సంతకం చేశాయి. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ ఇండియా సహా బ్రిక్స్ దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు.

## నేటి నుంచే సిఎం కప్ - 2024 ప్రారంభం

(మొదటి తరువాయి)

ముత్తన్న తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేవారు వెబ్ పోర్టల్ నందు తప్పక తమ పేర్లు, ఇతర వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న సి.ఎం. కప్ - 2024 లో భాగంగా నిజామాబాద్ జిల్లా గ్రామస్థాయి పోటీలు డిసెంబర్ 7 నుంచి 8వ తేదీలో రెండు రోజుల పాటు జరుపుతారు. గ్రామ పంచాయతీస్థాయి క్రీడలు, 1. అథ్లెటిక్స్, 2. ఫుట్బాల్, 3. కబడ్డీ, 4. కోకో, 5. వాలీబాల్, 6. యోగా విభాగాల కింద నిర్వహిస్తారు. విజేతలను మండల స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. మండల స్థాయి, నిజామాబాద్ మున్సిపాలిటీ స్థాయిలో డిసెంబర్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు (03 రోజులు) నిర్వహిస్తారు. జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు ఏడు రోజుల పాటు హైదరాబాద్‌లో జరిగే క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు వారికి ఆసక్తి ఉన్న క్రీడలో పాల్గొనేందుకు అనే వెబ్ పోర్టల్ నందు క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా వెబ్ పోర్టల్లో అప్లోడ్ చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే. ముత్తన్న తెలిపారు. ఇతర వివరాలకు 97011 77144, 98667 70889, 78159 57048 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాగలరు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

(మొదటి తరువాయి)

చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించింది.

# డా. ఎల్లంపల్లి నర్సింలుకు హార్దిక శుభాకాంక్షలు

**-మీడియా రంగంలో దశాబ్దకాలంగా సేవలందిస్తున్న ఎల్లంపల్లి**
**-డిసెంబర్ 1 న డాక్టరేట్ అందుకున్న జర్నలిస్ట్ ఎల్లంపల్లి నర్సింలు**
**-శుభాకాంక్షలు తెలిపిన ప్రజాసంఘాలు, జర్నలిస్ట్ నాయకులు, సామాజిక కార్యకర్తలు**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
గత దశాబ్ద కాలంగా మీడియా రంగంలో ఎన్నో అంశాల్లో రాణించి జాతీయ స్థాయిలో నేర, సామాజిక, రాజకీయ అంశాల్లో విశ్లేషణతో కూడిన వార్తా కథానాలను సమాజానికి అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల.. ప్రజలకు సంబంధించిన అంశాలను వార్తల రూపంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో గత పన్నెండు సంవత్సరాలుగా బెస్ట్ జర్నలిస్ట్ గా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి గ్రామీణ స్థాయిలో తన ప్రాథమిక విద్యనభ్యసించిన ఎల్లంపల్లి నర్సింలు 2004లో ఎలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి చేతుల మీదుగా ఉత్తమ విద్యార్థి అవార్డును అందుకున్నారు. విద్యాభ్యాసంలో చురుగ్గా ఉండే ఆ రోజుల్లోనే 'రాజీవ్ గాంధీ తరగని ఇంధన వనరులు' వ్యాసరచన పరీక్షలో మొదటి స్థానంలో నిలిచిన ఆయన అప్పటి మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోల్ల శశిధర్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ విద్యార్థి అవార్డును అందుకున్నారు. ఆటపాటల్లో చురుగ్గా పాల్గొనే అతను వాలీ బాల్ టోర్నమెంటుల్లోనూ అనేక బహుమతులు పొందారు. బాల్యదశలోనే 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' లో చేరిన ఆయన ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేటలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్నత విద్య (ఇంజనీరింగ్, ఎంబీఏ)ను పూర్తి చేశారు. అనంతరం ఫైనాన్షియల్ అనలిస్ట్, లెక్చరర్ గా విధులు నిర్వహించిన ఎల్లంపల్లి నర్సింలు వ్యాపార రంగంలోనూ మన్ననలు పొందారు. అంతే కాకుండా గత దశాబ్ద కాలంగా మీడియా రంగంలో తనదైన శైలిలో రాణిస్తూ పలుమార్లు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు అందుకున్నారు. నేర, సామాజిక, రాజకీయ అంశాల్లో వార్తా కథనాలు అందిస్తూ నవతేజ్ ఇన్స్టిటూట్ ఆఫ్ మీడియా అకాడమీ నుండి జర్నలిజం పట్టాను పొందారు. అనంతరం డిల్లీ వేదికగా ప్రశంసలు పొందారు. తాజాగా, మీడియా రంగంలో తాను అందిస్తున్న సేవలను గుర్తించిన 'ద అమెరికన్ యూనివర్సిటీ, యూఎస్ఏ వారు డిసెంబర్ 1న ముంబై లోని సోఫియా భాభా ఆడిటోరియం లో నిర్వహించిన కాన్వకేషన్ లో గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు జర్నలిస్ట్, డా. ఎల్లంపల్లి నర్సింలు కు శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశ కీర్తి...





**-ఎమ్మెల్యే - బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 06(తరంగాలు)**
బడుగు బలహీనర్గాల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాలు మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కాలినడక వెళ్లి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత చైతన్య మూర్తి మాత్రమే కాదు. న్యాయ శాస్త్రంలో గొప్ప పండితులు, గొప్ప పరిపాలన ధక్షకుడు, రచయిత ఆయనొక బహుముఖ ప్రజ్ఞావంతులు.దేశ భవితకు ఆయన ఆలోచనలు, వారి నిర్ణయాలు నేటికీ మూలాధారే అని అన్నారు. వారి స్ఫూర్తితో వారి ఆశయ సాధనలో భాగస్వామ్యత వహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిది అని అన్నారు. అంబేద్కర్ మన దేశ కీర్తి వారి జీవితాన్ని, వారి ఆశయాలను భవిష్యత్తు తరాలకు బోధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## డా.బి.అర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బీసీ నేత లింగంగౌడ్ పిలుపు



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 6(తరంగాలు):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు.మహనీయుని 68వ వర్ధంతి సందర్భంగా ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికై తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడని అన్నారు.ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు,మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా నాయక్ పాల్గొన్నారు

## కల్లా సైదమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం..



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 6(తరంగాలు):**
మొలకపట్నం గ్రామానికి చెందిన కల్లా సైదమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వేములపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతూ, ?5000 ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి తమ విధంగా తోడుగా నిలబడటానికి ప్రయత్నించడం మనుష్యత్వానికి అద్దం పట్టే కార్యమని ఆయన అన్నారు. గ్రామస్తులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి చేసిన ఈ మానవతా కృషిని ప్రశంసించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

**రూ.5వేలు అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా....**





**వర్ధన్నపేట,06డిసెంబర్, (తరంగాలు):**
మృతుడి కుటుంబానికి వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన పంతంగి సురేష్ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ సర్పంచ్ ముత్యం సంపత్ లతో కలిసి సురేష్ భౌతిక దేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం





**జఫర్గడ్ డిసెంబర్ 6 (తరంగాలు):**
ప్రపంచ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా మండల విద్యా విభాగము, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈరోజు 6 డిసెంబర్ శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి మండల ఐ ఈ ఆర్ పీ లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హిమ్మత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్, ప్రాథమిక పాఠశాల జఫర్గడ్ ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర్ హాజరైనారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జయప్రకాశ్ మాట్లాడుతూ దివ్యాంగులైనటువంటి వారు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో విజయాలను సాధిస్తూ, ఉన్నతమైనటువంటి పదవులను పొందారని మీరు కూడా దివ్యాంగులు అయినప్పటికీ ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో విజయాలను సాధించాలని సూచించారు. దివ్యాంగులు నిరాశ చెందకుండా అకుంఠిత కృషితో జీవితంలో రాణించాలని అభిలషించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక అంగ వైకల్యం ఉన్నప్పటికీ, వివిధ అంగాల ద్వారా నేర్చుకునేటువంటి పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని విజయాలను సాధించిన వారు ఎందరో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని మీరు కూడా విజయాలను సాధించాలని పేర్కొన్నారు..జఫర్గడ్ మండల ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ లక్ష్మణ్ సమగ్ర శిక్ష విద్యా విభాగం నుండి జఫర్గడ్ మండల దివ్యాంగులకు అందిస్తున్నటువంటి ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గర్ల్స్ స్టయిఫండ్ గురించి, ఉపకరణాల పంపిణీ మరియు ఫిజియోథెరపీ సేవల గురించి వివరించారు. దివ్యాంగులైనటువంటి పిల్లలకు క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథి మంగు జయప్రకాశ్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్ , మండల ఎమ్ ఐ ఎస్ కోఆర్డినేటర్ శివ కృష్ణ సి ఆర్ పి బాబు, సి ఆర్ పి స్వామి,విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



**తొర్రూర్ డిసెంబర్ 6 తరంగాలు**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిమన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనగారిన ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు ఆయన మనకు అందించిన రాజ్యాంగం ద్వారా మన హక్కులను కాపాడుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ఉపేందర్, నాగరాజు కృష్ణ,బాలాజీ రాజు, ప్రశాంత్, వెంకటేష్ యాకూబ్ మధు అనిల్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన వేణుగౌడ్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ యూత్ అధ్యక్షుడిగా రాణిగాని వేణుగౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా వేణుగౌడ్ మాట్లాడుతూ.... తనను గెలిపించిన జగద్గిరిగుట్ట డివిజన్ ఓటర్లకు, మద్దతిచ్చిన నాయకులకు, మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షులు గా తాటికాయల రాజేందర్



**జఫర్గడ్ డిసెంబర్ 6 (తరంగాలు):**
ఇటీవల ఇండియన్ యూత్ కాంగ్రేస్ విడుదల చేసిన సంస్థాగత ఎన్నికల పక్రియలో గత రెండు నెలల క్రితం సభ్యత్వ నమోదుతో పాటు ఓటింగ్ నిర్వహించారు వాటి ఫలితాలు బుధవారం సాయంకాలం విడుదల చేసారు ఈ ఎన్నికల్లో జాఫర్గడ్ మండల కేంద్రం వడ్డెగూడెం కు చెందిన తాటికాయల రాజేందర్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా తాటికాయల రాజేందర్ మాట్లాడుతూ నాకు ఈ ఎన్నికల్లో సహకరించిన మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య అలాగే ఎన్నికల్లో వెన్నంటె ఉండి నాకు సహకరించిన కాంగ్రేస్ పార్టీ నాయకులకు యువతకు కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి స్టాఫ్ బాల్ పోటీలకు తిమ్మంపేట పాఠశాల విద్యార్థులు




**జఫర్గడ్ డిసెంబర్ 6 (తరంగాలు) :**
మండలంలోని తిమ్మంపేటగ్రామలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్టాప్ బాలు పోటీలకు .మంద జశ్వంత్10వతరగతి లకావత్ దీపికా, మాచర్ల రిశిత 9వతరగతి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శారోన్, పీడీ హరిత తెలిపారు. నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అక్కడ మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారోన్, పి .డి హరిత ఉపాధ్యాయులు మాధవి లత ,జ్యోతి, విజయలక్ష్మి,, వాణి ,కృష్ణ మోహన్ ,మాల్య ,మధుకర్ ,హరిప్రసాద్, జహీరుద్దీన్ పాల్గొన్నారు.

# చలికాలం 'చింత' వద్దు మనకింక

**-పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డా.మోహన్ నాయక్**
**-శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్, కేసముద్రం**



**కేసముద్రం,డిసెంబర్ 6, ( తరంగాలు)**
చలికాలం రాగానే దగ్గు,జలుబుతో తరచూ చిన్నపిల్లలు ఆసుపత్రుల పాలవుతుంటారు.తల్లిదండ్రులు కూడా భయాందోళనతో వేలకు వేలు ఖర్చు చేస్తూ పిల్లల పట్ల శ్రద్ధ చూపిస్తుంటారు.కానీ సకాలంలో,శీతాకాలం జాగ్రత్తలు పాటిస్తే ఈ చింత ఏదీ అవసరం లేదంటున్నారు శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ డాక్టర్ మోహన్ నాయక్.వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ప్రజలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను ,ప్రయాణాల్లో,రోజువారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు పలు సూచనలు చేశారు డాక్టర్ మోహన్ నాయక్.ఈ చలికాలంలో చిన్నారులను ఎక్కువగా బైకులపైన కానీ,రాత్రివేళ సమయాలలో ప్రయాణాలు చేయకూడదు.ఎందుకంటే ప్రయాణ సమయల్లో చిన్న పిల్లలు శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతూ ఉంటారు.మంచు ఎక్కువ కురవడంతోచలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.దీంతో చిన్నారుల శ్వాస నాళాలు బిగిసుకుపోతాయి.తద్వారా శ్వాస తీసుకునేందుకు ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది.పిల్లల్లో కొంత మందికి శ్వాస నాళాలు కొద్దిగా క్లోజ్ అయి ఉంటాయి.వాటి వలసశ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు.ఇలాంటి సమయాలలో తల్లితండ్రులు పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి.మందంగా ఉన్న దుస్తులు బెటర్...!ముఖ్యంగా ప్రయాణం చేసేటప్పుడు చిన్నారులను బైక్ ముందర కూర్చోపెట్టకూడదు. పిల్లలను తల్లి భుజాలపై వేసుకోవచ్చు.లేకుంటే ఓ ఏడాది నుంచి 5 ఏళ్ల పిల్లలను బైకు సీటుపై కూర్చోబెట్టవచ్చు. ప్రయాణం చేసేటప్పుడుగానీ, సాధారణంగా చలి ఎక్కువగా ఉనప్పుడు చిన్నారుల దుస్తులు కొద్దిగా మందంగా ఉండేలా చూడాలి. దుస్తులు పలుచగా ఉన్నవివాడితే చలి ప్రభావం పెరిగి వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.పిల్లలను చాలా దగ్గరికి తీసుకొని హత్తుకుని నిద్రపుచ్చుటం వల్ల తల్లి శరీరంలో ఉన్న వేడిమి పిల్లలకు ఉపశమనం కలిగిస్తుంది.తల్లులు నీళ్లెక్కువగా తీసుకోవాలి,అప్పుడే పుట్టిన పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల తల్లిపాలు ఎక్కువగా పలుచగా ఉంటాయి.ఆ పాలు తాగితే చిన్నారుల శరీరంలో చిన్న చిన్నగడ్డలు గడ్డలుగా ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. అలా ఇబ్బందులు కాకుండా ప్రతిరోజు ఆ తల్లి ఒకటి నుంచి ఐదు లీటర్ల నీళ్లు తాగడం వల్ల మందంగా ఉన్న పాలు పలుచగా మారుతాయి.శీతాకాలంలో దాహం ఎక్కువ వేయక పోయినా పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తల్లులు నీరు అధికంగా తీసుకోవడం మంచిది.ఆహారపదార్థాల విషయానికొస్తే..ఎక్కువగా ఆకుకూరలు తినడం వల్ల ప్రోటీన్స్ ఎక్కువగా వస్తాయి.పిల్లలకు కూడా చాలా మంచిది.పాలిచ్చే తల్లులు ఆపిల్ పండ్లు,దానిమ్మ, అరటిపండు మొదలగు ప్రోటీన్స్ ఉన్న ఫలాలు,ఆహార పదార్థాలు తినడం వల్ల పిల్లలకు ఆరోగ్య సమస్యలు ఉండవు.ఆరోగ్యంగా ఉంటారు. ఈరోజుల్లో ఆరోగ్యమే మహాభాగ్యం కదా.

# అంబేద్కర్ కృషి ఫలితంగానే స్త్రీలు స్వేచ్ఛగా హక్కులను పొందుతున్నారు

**-తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళ కార్యదర్శి బంటు కవిత.**



**మిర్యాలగూడ ఆర్సీ,06 డిసెంబర్,తరంగాలు):**
అంబేద్కర్ కృషి ఫలితంగానే సమాజంలో స్త్రీలు స్వేచ్ఛగా హక్కులను పొందుతున్నారని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళ కార్యదర్శి బంటు కవిత అన్నారు.భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ,వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో గణేష్ కూరగాయల మార్కెట్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై అలాగే ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా కుల, మత, ప్రాంత, లింగ,భాష, రంగు,రూపం అనే భేదాలు లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 12 నుండి 35 వరకు దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కలిగే విధంగా రూపకల్పన చేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ భారత దేశంలో జన్మించడం భారతీయులకు గొప్ప వరమని తెలియజేశారు.అయన దూర దృష్టతో అలుపెరగని మేధా సంపతితో తన కలాన్నే ఆయుధంగా మార్చుకొని తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి అనగారిన ప్రజలతో పాటుగా దేశంలోని ప్రజలందరి అభ్యున్నతకై కృషి చేసిన గొప్ప మేధావని మరలా అలాంటి మహోన్నతరమైన వ్యక్తులను చూడడం ఈ ప్రపంచంలో చాలా అరుదని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం కార్యదర్శి బంటు కవిత,మాల మహానాడు సంఘం ధనమ్మ,ఉమా,వింజమూరు,లలిత, తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల కల్వల విద్యార్థులు స్టాప్ బాల్ బేస్బాల్ ఎంపిక



**కేసముద్రం,డిసెంబర్ 6, (తరంగాలు)**
కేసముద్రం మండలం ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్ 17 బేస్ బాల్ స్టాప్ బాల్ ఎంపిక య్యారు విద్యార్థులు 7 8 9 తేదీలలో కరీంనగర్ జగిత్యాలలో ఆడనున్నారు ఎంపిక పట్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ కల్లూరు ప్రభాకర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ఉపాధ్యాయులు సోమయ్య వీరబాబు రమేష్ చంద్రమోహన్ నరసయ్య శ్వేత ప్రవళిక పిడి లలిత అభినందించారు


# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



**కేసముద్రం,డిసెంబర్ 6, (తరంగాలు)**
భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా కేసముద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఢిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,మార్కెట్ డైరెక్టర్ వసంతరావు,సమ సుధాకర్,కళ్లెం శ్రీను,నేతాజీ, జలంపల్లి శ్రీను,శ్రీరామ్,విక్రమ్,సుందర్ వెంకన్న,పోలేపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు బిఆర్ అంబేద్కర్

**-అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**
**-వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట ప్రతినిధి ,06డిసెంబర్, (తరంగాలు):**
దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించారని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమానికి వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఆర్థిక,సామాజిక,రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాలలో అణగారిన వర్గాలకు సమాన వాటా సమ న్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్,మార్కెట్ డైరెక్టర్ బచ్చు గంగాధర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న,సిలివేరు శ్రీధర్ యాదవ్,పులి శ్రీను,పాలకుర్తి సారంగపాణి,ఎండీ అన్వర్,కొండేటి బాలకృష్ణ,మరుపట్ల సాయి,ఖీమా నాయక్,సమ్మెట రాంబాబు,చీటూరి రాజు,దుబ్బాక శివ,ఐత సుధాకర్,విలాసారాపు వెంకటేష్,బూర అశోక్,బొంత కాంతం,ప్రశాంత్,మధుకర్,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# స్వీయ రక్షణకు కరాటే అవసరం





## -రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ ప్రతినిధి, 6 డిసెంబర్, (తరంగాలు)**
ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం బాల బాలికలకు కరాటే విద్య అవసరమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షన్ ద్వారా బాలికల కొరకు ఏర్పాటుచేసిన స్వీయ రక్షణ శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చట్టాలు ఎన్ని తెస్తున్నా...షీ టీం లను నియమిస్తున్న బాలికలు, యువతులు, మహిళలపై దాడులు ఆగడం లేదని, ఇలాంటి పరిస్థితుల నుంచి బాలికలు తమకు తాము రక్షించేందుకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలికలపై జరుగుతున్న ఆకృత్యాలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని,బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు, విపత్కర పరిస్థితుల్లో రక్షించుకోవడానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. బాలికలకు విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ విద్యలు నేర్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ కల్పించుటకు జిల్లా కలెక్టర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కు ధీటుగా



నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులందరికి ఒకే చోట నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో20 నుండి 25 ఎకరాల విశాలమైన స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయుటకు ఇటీవల శంకుస్థాపక చేశామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫామ్ లు, టెక్స్ట్,నోట్ బుక్ లను అందించడం తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం బాలిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి తెలిపారు. బాలికలు ఇష్టపడి చదివి భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. మహిళల ప్రాతినిథ్యం పెరుగుతున్న నేపథ్యంలో బాలికలను ఉన్నత విద్యలు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. కౌమార దశలో ఉన్న బాలికలకు జీవిత నైపుణ్య విద్య మరియు ఇతర ఆరోగ్య సమస్యల పరిష్కారానికి స్నేహ క్లబ్ లు తోడ్పాటు అందిస్తాయని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న పాలన విజయవత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేసి, వారి ప్రసంగాలు విని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేలా ప్రోత్సహించారు. అంతకుముందు స్వీయ రక్షణ కోసం బాలికలుమార్షల్ ఆర్ట్స్ లోని పంచులు,కిక్ లను ఉపయోగించి ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కరాటే కాంపిటీషన్లో గెలుపొందిన వారికి మంత్రి కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ ఉమా దామోదర్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది జిల్లా చరిత్రలో నిలబడి పోతుంది..








**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 6(తరంగాలు):**
దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్లాంట్ ప్రారంభోత్సవ ఏర్పాటును పరిశీలించిన మంత్రులు. ఇరిగేషన్ శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు మరియురవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులకు ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-బి ఎల్ ఆర్, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేసిన మంత్రులు. పవర్ ప్లాంట్లో యూనిట్-2 ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి.

**ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ**
ఒక సంవత్సర పరిపాలన పూర్తి చేసుకున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజలందరూ విజయోత్సవాలు చేసుకుంటున్నారు అని అన్నారు. సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయమనే నినాదంతో ముందుకు కొనసాగుతున్నాం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంగా డెవలప్మెంట్ వెల్ఫేర్ ఇంక్లూజివ్ లో సోషల్ జస్టిస్ మా మూల సిద్ధాంతాలు దీని ప్రకారమే ఒక సంవత్సర పరిపాలన కొనసాగింది అని అన్నారు. అదే పద్ధతిలో మరో నాలుగు సంవత్సరాల పరిపాలన కొనసాగించబోతున్నాం అన్నారు. ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకోవడంలో భాగంగానే 800 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ను మిర్యాలగూడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రారంభించడం సంతోషదాయకం, ఇది జిల్లా చరిత్రలో నిలబడబోతుంది అని అన్నారు. తదనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ముఖ్యమంత్రి నీటి విడుదల చేయనున్నారు అని తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ సంవత్సర కాలంలో ఇరిగేషన్, విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించింది అని అన్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా నేరేడుచర్ల రోడ్డు నందు గల సూర్య తేజ రైస్ మిల్ ఇండస్ట్రీ నందు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కాసాని శిరీష కు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన డాక్టర్ బొల్లమళ్ళ నర్సింగ్ రావు దంపతులు




**కుత్బుల్లాపూర్ (తరంగాలు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా రాజీవ్ గాంధీ నగర్ నివాసి దళిత సంఘం నాయకురాలు బొల్ల మల్ల గీత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బొల్ల మల్ల నర్సింగ్ రావుతో పాటు రూప, శివాని ముదిరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలో రాణిస్తున్న కేజీబీవీ విద్యార్థిని



**కేసముద్రం, డిసెంబర్ 6, (తరంగాలు)**
జాతీయస్థాయి కరాటే పోటీలో రాణిస్తున్న కేజీబీవీ విద్యార్థిని ని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు. ఇటీవల హనుమకొండలో బిఎంఆర్ కరాటే అకాడమీ వారు నిర్వహించిన జాతీయస్థాయి కరాటే &కుంగ్ - ఫు,స్పా రింగ్ ఆల్ కలర్ బెల్ట్ స్పారింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేజీబీవీ లో చదువుతున్న విద్యార్థిని చెన్నభోయిన అక్షితను మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, జి సి డి ఓ విజయ కుమారి లు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంగ్- ఫు & కరాటే & ఉషు కోచ్ గడ్డల రాజు మరియు కేజీబీవీ ఇంచార్జ్ హెచ్ఎం అరుణ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పాలగాని వెంకటేష్ గౌడ్ ఘన నివాళులు..



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 6(తరంగాలు):**
భారత రాజ్యాంగ సృష్టికర్త, సమానత్వ స్ఫూర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలో ఘన నివాళులర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పొలగాని వెంకటేష్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, ఆయన అందించిన విశేష సేవలను పొలగాని వెంకటేష్ గౌడ్ గుర్తు చేశారు. డాక్టర్ అంబేద్కర్ న్యాయ సమానత్వం, సమాజంలో దళితుల హక్కుల కోసం చేసిన పోరాటం దేశానికి మాత్రమే కాక, ప్రపంచానికి ఆదర్శప్రాయమైనది. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన మేధస్సు, శ్రమ ప్రతి భారత పౌరుని హక్కులను రక్షించే అత్యుత్తమ దృశ్యంగా నిలిచింది అని ఆయన అన్నారు. అంబేద్కర్ మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం అమూల్యమైన సిద్ధాంతాలు ప్రవేశపెట్టారని, ఆయన కలల భారత్ కోసం యువతను ఆదర్శంగా నిలవాలని వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ ప్రాముఖ్యతను యువతలోకి తీసుకెళ్లడం సర్వజన బాధ్యత అంటూ పొలగాని వెంకటేష్ గౌడ్, ఈ రోజు మన సమాజానికి అంబేద్కర్ స్ఫూర్తి అత్యవసరమని అన్నారు. ఈ కార్యక్రమం వైభవంగా సాగిన సందర్భంగా న్యాయ సమానత్వం, సామాజిక న్యాయం పై చర్చా కార్యక్రమం కూడా నిర్వహించబడింది.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అల్లం గణేష్ ఎన్నిక

**ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన అల్లం గణేష్**



కేసముద్రం, డిసెంబర్ 6, (తరంగాలు) యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అల్లం గణేష్ ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎంతో నమ్మకంతో యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించినటువంటి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,పొరిక సాయి శంకర్,కంకర అయ్యప్ప రెడ్డి,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం



వరంగల్ ప్రతినిధి ,06డిసెంబర్,(తరంగాలు): నూతన వధూవరులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు.శుక్రవారం జఫర్ ఘడ్ మండల మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి కుమార్తె రాధ-అవినాష్ ల వివాహం హనుమకొండ లోని వడ్డేపల్లి పీజీఆర్ గార్డెన్స్ లో జరిగింది.ఈ వేడుకకు కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు.అనంతరం వివాహ వేడుకకు హాజరైన పలువురు నేతలు మల్లేశంను మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎంఎస్ఆర్ గార్డెన్ లో ఎల్లారెడ్డి-శైలజ వివాహ వేడుకల్లో పాల్గొన్న యెల్లంలా సంజీవరెడ్డి



ఆలేరు ఆర్సీ,డిసెంబరు 06(తరంగాలు) : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్స్లో మోటకొండూరు మండలంలోని అమ్మనబోల్ మధిర అభిద్ నగర్ గ్రామానికి చెందిన లోట్ల బాపురెడ్డి కుమారుడు ఎల్లారెడ్డి మరియు తుమ్మలగూడెం గ్రామానికి చెందిన సింగనబోయిన జంగయ్య కుమార్తె శైలజ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెసు పార్టీ నాయకులు యెల్లంలా సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్



హన్మకొండ ప్రతినిధి ,06డిసెంబర్,(తరంగాలు): టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కలిశారు.నూతనంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కేఆర్ దిలీప్ శుక్రవారం హన్మకొండలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవిందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దిలీప్ రాజ్ ను చైర్మన్ రవిందర్ రావు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి,బొమ్మినేని రాకేష్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కల్యాణ్,ఐనవోలు,వర్ధన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సుధీర్,పత్రి బాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యావైద్య రంగాలకు పెద్ద పీట

**-ది వీక్ బెస్ట్ హాస్పిటల్స్" అవార్డ్స్ 2024 కార్యక్రమంలో డిప్యుటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు తో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**







హైదరాబాద్, 06డిసెంబర్ (తరంగాలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా,వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన "ది వీక్ బెస్ట్ హాస్పిటల్స్" అవార్డ్స్ 2024 కార్యక్రమంలో డిప్యుటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ దేశం లోనే ప్రముఖ మెడికల్ హబ్గా తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం ఎదుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవ రంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో గతంలో ఉన్న రెండు లక్షల రూపాయల వైద్య పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచడం ద్వారా లక్షలాది మంది ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తున్నామని అన్నారు. "సిటీ అఫ్ హోప్ అండ్ రైసింగ్ అఫ్ తెలంగాణ" నినాదంతో వైద్య రంగంలో మరిన్ని విజయాలు సాధించడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.

# ప్రతి గర్భిణీ స్త్రీకి దంత సంరక్షణ ఎంతో అవసరం





**-వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి**

వర్ధన్నపేట ప్రతినిధి ,06డిసెంబర్,(తరంగాలు): ప్రతి నెల ప్రతి గర్భిణీ స్త్రీ కి నోటి సంరక్షణను తప్పనిసరి చేస్తూ వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దంత సంరక్షణ ప్రతి గర్భిణీకి అనే కార్యక్రమాన్ని శుక్రవారం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిగుళ్ళు,దంత సమస్యలు గర్భస్థ దశలో పిండం ఎదుగుదలను నిరోధించి తక్కువ బరువు,నెలలు నిండని ప్రసవాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు.హార్మోన్ స్థాయిల హెచ్చుతగ్గుల వల్ల గర్భిణీ స్త్రీలలో దంత సమస్యలు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందన్నారు.ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ భరత్ రెడ్డిలను సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి అభినందించారు.అనంతరం ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ గర్భస్థ దశలో నోటి, దంత సమస్యలను నివారించకుంటే పిండం ఎదుగుదలలో ఇంకా అనేక రుగ్మతలు వచ్చే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయని అన్నారు.వర్ధన్నపేట ఆసుపత్రిలోని డెంటల్ డిపార్ట్మెంట్ లో ప్రతి మూడు నెలలకు ఒకసారి కనీసం దంత వైద్య పరీక్షలు చేసుకునే విధంగా రోగులను ప్రోత్సాహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ భరత్ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,డాక్టర్ పూర్ణిమల చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు మౌత్ వాష్ లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ మిరియం, ఫ్లోరెన్స్,నర్సింగ్ సూపరింటెండెంట్, సిస్టర్స్, వైద్యులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్ కు నివాళి





**-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కేమోహన్**

చెన్నూర్, డిసెంబర్ 06. (తరంగాలు) అట్టడుగు వర్గాల ఐక్యతలోని అంబేద్కర్ ఆశయాలు ఉన్నాయని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సి మేనేజ్మెంట్ వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అంబేద్కర్ 68వ,వర్ధంతి స సభలో దూర్కే మోహన్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని విమర్శించారు మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని పేర్కొన్నదని చెప్పారు అంబేద్కర్ ను ప్రపంచమంతా కీర్తిస్తుండగా జ్ఞాన సంపన్నుడిగా కీర్తిస్తుంటే మనదేశంలో ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ ఆయనను కించపరుస్తున్నారని విమర్శించారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమాన అన్యాయం ఉండకూడదన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. నేటి బిజెపి సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని తద్వారా రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజులలో సామాజిక తరగతులు సమరభేరి మోగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి ఉద్యోగ అవకాశాలు ఇప్పించినప్పుడే ప్రపంచంలో భారతదేశం ముందుకెళ్తుందని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ కుమారస్వామి, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు కే ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీధర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాజేశం, జిల్లా నాయకులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ బీఆర్ఎస్,బీజేపీ నాయకుల్లారా

**-రాష్ట్ర సంక్షేమం మరిచి రాద్ధాంతం చేయడం సరికాదు**
**-టిపిసిసి అధికార ప్రతినిధి, మహబూబాబాద్ ఇంచార్జ్ బండి సుధాకర్ గౌడ్**



**మహబూబాబాద్ ప్రతినిధి,06 డిసెంబర్ (తరంగాలు):** రాష్ట్ర సంక్షేమం మరిచి బిఆర్ఎస్, బిజెపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి,మహబూబాబాద్ ఇంచార్జ్ బండి సుధాకర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటి నెరవేర్చుతూ ఇప్పటికే అన్ని రంగాల సంక్షేమం కోసం 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.డిసెంబర్ 7,2023 రోజు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి, రబీ సీజన్లో మొదటి ఆరు నెలలకు గాను 7600 కోట్లు, జమ చేయడం జరిగింది.రెండో ఆరు నెలలకు గాను దాదాపు 26 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసి మొత్తం రైతంగానికి 28600 కోట్ల రూపాయలు వెచ్చించి రైతు బిడ్డ అని నిరూపించుకున్నారన్నారు. బిఆర్ఎస్ హయాంలో రెండు విడుతల రైతుబంధు కింద 14000 కోట్లు ఇచ్చారు. రైతంగానికి ఏ ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేసిందో మీరే అర్థం చేసుకోవాల్లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 80 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారని, 50 లక్షల మంది గృహాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నాము. 500 కే గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తూ, పదిలక్షల ఆరోగ్య భీమా, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఉద్యోగాల భర్తీ, యువత నైపుణ్యానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు,హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడానికి హైడ్రా, మూసి ప్రక్షాళన, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, ధరణి ప్రక్షాళనతో భూ సమస్యలు పరిష్కారం, విద్యార్థులకు మేస్ చార్జీలు పెంచడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం, సచివాలయంలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు,తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వాస్తవాలు ఈ విధంగా ఉంటే ప్రతిపక్షాలు ఓర్వలేక నేల విడిచి సాము చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు.ఖబర్దార్ బీఆర్ ఎస్, బీజేపీ నాయకుల్లారా అని హెచ్చరించారు.ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేస్తాం, ప్రజలు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు అన్నారు.10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి,తెలంగాణ సంపదను దోచుకొని దాచుకున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అన్ని అవకతవకలను వెలికి తీసి ప్రజల ముందు ఉంచి ప్రజాక్షేత్రంలో శిక్షిస్తామని హెచ్చరించారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 06(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎల్మినేటి సందీప్ రెడ్డి శుక్రవారం రోజు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వారు భువనగిరి శ్రీ సాయి కన్వెన్షన్లో రాజాపేట మండలం మాజీ జేపీటీసీ చామకూర గోపాల్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం మన్నెగూడ బీఎంఆర్ సార్థలో రాజాపేట మండలం మాజీ మదర్ డైరీ డైరెక్టర్ ఎరుకల గాల్ రెడ్డి కుమారునీ వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతరం పెద్ద అంబర్ పేట ఎస్ఎన్ఆర్ కల కన్వెన్షన్లో పోచంపల్లి మండలం సామ మదుసుధన్ రెడ్డి కుమార్తె వేడుకల్లో పాల్గొన్నారు.వీరితోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీలు కోట పుష్పలత మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, మాజీ ఎంపిపి సరస్వతి, వెంకట్రామ్ రెడ్డి , తిరుమలేష్, మహిపాల్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 06(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన పీడిత ప్రజల జీవితాలను మార్చడానికి తన కుటుంబాన్ని తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కృషి చేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, లొంగని ఆత్మగౌరవ పోరాటం తాకట్టు పడని తిరుగుబాటు అనితర సాధ్యమైన మహోత్తర త్యాగం కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి గంజి సందీప్, పండుగ కిరణ్, ఎస్.కె యాకూబ్, ఎస్.కె హైమద్, ఉడుత రాజు, ఎడ్ల వెంకటేష్, పల్లెపాటి హరిశంకర్, పల్లెపాటి స్వామి, పల్లెపాటి బాలరాజ్, రాంపల్లి సుధాకర్ తాజ్పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ కు ఘన సన్మానం





**-సన్మానించిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**

**వర్ధన్నపేట ప్రతినిధి ,06డిసెంబర్,(తరంగాలు):** వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కేఆర్ దిలీప్ రాజ్ ను వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ నాయకులు మరుపట్ల సాయి, ల్యాబర్తి కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజబాబు (చిన్న)లు శుక్రవారం హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీత వేయడం పార్టీ భవిష్యత్తుకు శుభశూచకం అన్నారు.రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన యువతకు పార్టీ పదవుల్లోనూ,ప్రభుత్వంలోనూ భాగస్వాములను చేయడం ద్వారా భవిష్యత్ యువ కార్యకర్తల్లో స్ఫూర్తిని నింపుతుందని అభిప్రాయ పడ్డారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న క్రమంలో ఆయన దేశవ్యాప్తంగా పార్టీలో యువరక్తాన్ని నింపేలా చేస్తున్న కృషి యావత్ యువతను ఆకర్షించేలా ఉందని అన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ పీసీసీ అధ్యక్షుడుగా భాద్యతలు చేపట్టిన నాటి నుండి నేడు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వరకు యువతకు ప్రాధాన్యతనిస్తూ పార్టీని బలోపేతం చేయడం వలనే ఈ రోజు పార్టీ మరింత బలంగా మారిందని పేర్కొన్నారు.నూతనంగా వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా ఎన్నికైన దిలిప్ రాజ్ యువ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి యువ కార్యకర్తలకు అండగా ఉండి ముందుకు నడిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ కోరారు.

## నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**దేవరుప్పల,06డిసెంబర్ (తరంగాలు):** దేవరుప్పల మండలానికి అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన అంబులెన్స్ సేవలను పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసరించారన్నారు.మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం తో పాటు పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.ఆపద సమయంలో ఈ అంబులెన్స్ దోహదపడుతుందని తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు నల్లా శ్రీరాం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేయండి..

**-తెలంగాణ రైతు సంఘం డిమాండ్**



**పాలేరు ఆర్సీ,06డిసెంబర్ (తరంగాలు):** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న పోస్ట్ కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు యడవల్లి రమణారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలోని యడవెల్లి పద్మా రెడ్డి భవనంలో రైతు సంఘం సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అదితిగా యడవల్లి రమణారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా రూ .2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి చేయకపోవడంతో, సంపూర్ణ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన, రాష్ట్రంలో రైతులకు రూ .2 లక్షల రుణమాఫీ రైతులకు రాలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం రైతులకు రుణమాఫీ పూర్తిగా అమలు చేయడం జరిగిందని ప్రకటించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకుల్లో వ్యవసాయ రుణాల కోసం తీసుకున్న రుణాన్ని రైతులందరికీ రూ.2లక్షల రుణాన్ని మాఫీ చేయాలని కోరుతూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలో కూడా ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా మండలంలోని కల్లూరి గూడెం సొసైటీలో రైతులు తీసుకున్న రుణాలు 30శాతం వరకు రుణమాఫీ కాలేదని, అలాగే చేగొమ్మ సొసైటీలో 50శాతం వరకు,నాగార్జున గ్రామీణ బ్యాంకు పాలేరు 50 శాతం మంది రైతులకు రుణమాఫీ అమలు కాలేదని చెప్పారు. ఇలా మండలాల్లోనే సగం మంది రైతులు రుణమాఫీ కాకుండా, రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని, రుణమాఫీ అందరికీ అమలు చేశామని బహిరంగ సభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయటం సత్యాలను దాచి పెట్టడమే అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ కాలేదని తెలియజేయడం కోసం మండలంలో రుణమాఫీ కానీ రైతుల నుండి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా సమస్యను తెలియజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రుణమాఫీ కానీ రైతులు తమ సమస్యను పోస్ట్ కార్డు ద్వారా ప్రభుత్వానికి తేలిచేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మాతరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు ,బిక్కసాని గంగాధర్, వ్య.సా కా. మండల కార్యదర్శి గన్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతికి ఘన నివాళులు

**ఉసిల్ల కుమార్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6,(తరంగాలు)**
రంగశాయిపేట జంక్షన్ లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పుర స్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉసిల్ల కుమార్ మరియు కెవిపిఎస్ నాయకులు ఉసిల్ల కుమార్ మాట్లాడుతూ సమాజంలో దోపిడీకి, అన్యాయాలకు బలైపోతున్న అట్టడుగువర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపశిల్పియే కాకుండా సామాజిక సామరస్యానికి అజరామరమైన ఛాంపియన్‌గా నిలిచారని కొనియాడారు.దళిత కుటుంబం నుంచి వచ్చి భారత రాజకీయాల్లో అత్యంత ప్రధాన నాయకునిగా ఎదిగారని తెలిపారు. అంబేద్కర్ విలువల కోసం మనం నిత్యం శ్రమించాలని సూచించారు. 1956 లో కన్నుమూసినప్పటికీ ఆయన భావజాలం, ఆలోచనలకు దక్కిన గుర్తింపు ఏళ్లకొలది పెరుగుతూనే ఉందని చెప్పారు.ముఖ్యంగా దళిత నేపథ్యం,షెడ్యూల్డ్ కులాల్లో ఆధారమై ఓటింగ్ సరళిని ప్రభావితం చేస్తోందని అన్నారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళి అర్పించడం ద్వారా మనకు మనం గౌరవించుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్నే కరుణాకర్,కారు శ్రీ పాల్, స్వామి,శ్రీను,యాకూబ్,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.


## బండౌతపురం గ్రామం లో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**వర్ధన్నపేట డిసెంబర్ 6 (తరంగాలు):**
బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వర్దన్నపేట్ మండలం లోని బండౌతపురం గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోమారపల్లి వంశీ,వివేకానంద,ఏకాంబరం, నవీన్ అనిల్ సుమలత లావణ్య శిరీష,దీపిక, మానస, జయమ్మ, మల్లమ్మ, యూత్ సభ్యులు మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**-దేశానికి అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారు**
**-నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ జిమ్మిడి గోపాల్**



**చెన్నూర్, డిసెంబర్ 06. (తరంగాలు)**
భారతదేశానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని, నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమిడి గోపాల్ తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి ఈ సందర్భంగా. మంచిర్యాల పట్టణంలోని, స్థానిక ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం మహిళలకు ఓటు హక్కు ఎస్సి ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్ధమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, సంజయ్, శంకర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు పిలుపు మేరకు వడ్డెర ఎస్టి సాధనకై ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిట్ల మల్లేష్ శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వివేకానంద ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిట్ల మల్లేష్ మాట్లాడుతూ.... అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టీ డిమాండ్ కోసం పోరాడుతున్నామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీ లో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారని, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు.గతంలో జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ....
రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీలుగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరుతూ గతంలో మీరు మా వడ్డెర కులం గురించి అసెంబ్లీలో మాట్లాడి మా కులానికి ఎంతో మేలు చేశారని ఇప్పుడు కూడా అసెంబ్లీలో మాట్లాడి మా వడ్డెర కులం గళం వినిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇరగదిండ్ల తిరుపతి,జిల్లా గౌరవ అధ్యక్షుడు శివరాత్రి బాలయ్య, జిల్లా నాయకులు వల్లెపు శ్రీను,వడ్డే రాములు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలి





**-మహిళా సాధికతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి...**

**తొర్రుర్, 06డిసెంబర్ (తరంగాలు):**
అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు.శుక్రవారం తొర్రుర్ పట్టణంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా, బలోపేతం చేయడానికి,ఈ మహిళా శక్తి క్యాంటీన్లు దోహదపడతాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం 150 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తుందని,గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే అని, నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళ అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు .రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ సి ఐ హమాలీ కూలిపనులను అడ్డుకోవడం మానవత్వం కాదు

**-రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి**
**-అర్హత లేని వారికి పని కల్పించాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేస్తున్న సీఐటీయూ అధ్యక్షుడు ఎర్ర శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలి**
**-విలేకరుల సమావేశంలో ఎఫ్.సి.ఐ గోదాం హమాలీల ఆవేదన**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాం లో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని,రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోడం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హమాలీలు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎప్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు .సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు ఎర్ర శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు.అదేవిధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోడానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నారన్నారు.ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు,నగర అధ్యక్షులు నరాల నరేష్,సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్,హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఎల్ది సురేష్,రంజిత్,వీరబాబు,వీరేష్,ఏడుకొండలు,మురళీకృష్ణ,కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**-ఎన్ బిబిజెర్పీస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు**


**తొర్రూర్ డిసెంబర్ 6 తరంగాలు**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని నేషనల్(బేడ)బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు అన్నారు.శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పస్తం సైదులు మాట్లాడుతూ....యువత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షులు కిన్నెర చిన్న గురవయ్య, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి శివగోపాల్, జనగాం జిల్లా ఇంచార్జ్ నర్కుటి రాము,మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు, మహబూబాద్ జిల్లా సెక్రెటరీ సిరిగిరి లక్ష్మణ్, మహబూబాద్ జిల్లా సహా కార్యదర్శి భూతం సైదులు, పూణే జిల్లా యూత్ అధ్యక్షుడు టేకు సమ్మయ్య, కళ్యాణి ఉప్పయ్య,పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆశీర్వాదాలు అందుకున్న కాంగ్రెస్ పార్టీ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్

**ఓరుగంటి శ్రీకాంత్ రజక**



**నర్సింహుల పేట డిసెంబర్ 6 తరంగాలు**
యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నర్సింహుల పేట మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా విజయం సాధించిన సందర్భంగా నా మార్గదర్శకులు ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రు నాయక్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఓరుగంటి శ్రీకాంత్ రజక మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న త్వరణంలో పార్టీ గుర్తించి నాకు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గా ఛాన్స్ కల్పించారని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సారధి నగర్ - మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం

**-జిల్లా లెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**
**-శనివారం ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న స్థానిక సారధినగర్-మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి మార్గం ప్రారంభోత్సవానికి సిద్దమైనట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం మామిళ్లగూడెం-సారధినగర్ లను అనుసంధానించే రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అండర్ బ్రిడ్జ్ కి ఇరువైపుల కలెక్టర్ స్థానికులతో కలిసి తిరిగారు. ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.శనివారం రైల్వే అండర్ బ్రిడ్జ్ నీ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ వి.రవికుమార్, ఆర్ఐ.ఎస్.కే.వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**
**-పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ. హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కొనియాడారు. 62 వ.హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని సిటీ పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ ముందుగా సాయుధ హెూంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలించారు. పరేడ్ కమాండర్ గా ఈ.వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఇటీవల భారీ వరదల సమయంలో తమ ఇల్లు సైతం వరద తాకిడికి గురై కుటుంబం ఇబ్బందులలో వున్నప్పటికి అంకిత భావంతో సమాజ సేవలో నిమగ్నమైయ్యారని అన్నారు. సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ.... హెూంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర,కేరళ,మధ్యప్రదేశ్,చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హెూంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం హెూంగార్డుల స్పోర్ట్స్‌మీట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ ,అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి , ఏసీపీ సాంబరాజు,ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్,నర్సయ్య ,హెూంగార్డు ఆర్ ఐ సురేష్,శ్రీశైలం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తాం

**రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**నల్గొండ ఆర్సి,06డిసెంబర్ (తరంగాల)**
రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన, పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలల ప్రాజెక్టు అని ,ముఖ్యంగా కరువు ప్రాంతమైన బ్రాహ్మణ వెళ్లెములకు ఉదయ సముద్రం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణవెళ్లెముల ప్రాజెక్టు గొప్ప విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బ్రాహ్మణవెళ్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్లములకు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేములకు సంబంధించి నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తామని, వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,. తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా ప్రాజెక్టుల సీఈ అజయ్ కుమార్, సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గొల్లకురుమల సమస్యలు పరిష్కరించాలి

**-జియంపిఎస్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినతిపత్రం అందజేత**
**-12న ఇందిరా పార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి**
**-జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**



**చెన్నారావుపేట, 06డిసెంబర్ (తరంగాలు ):**
గొల్లకురుమల సమస్యలు పరిష్కరించాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం(జి యం పి ఎస్ ఎస్) జిల్లా కార్యదర్శిపరికి మధుకర్ అన్నారు. శుక్రవారం వరంగల్‌జిల్లా చెన్నారావుపేట మండల తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్ కి పలు డిమాండ్లతో గొర్రెలు,మేకలు పెంపకందార్ల సంఘం చెన్నారావుపేట మండలం కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకూరుమలకు గతంలో రెండో విడుత గొర్రెల పంపిణి కోసం డిడి లు తీసిన వారందరికి గొర్రెల పంపిణి చేస్తామని,మీగిలి ఉన్న వారందరికి ఒకొక్కరికి రెండు లక్షల చొప్పున గొర్రెలు కొనుగోలు కోసం నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.హామీని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా గొల్లకురుమలకు, గొర్రెలకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు 10 లక్షలు ఎక్స్రేషియా, ప్రమాదవశాత్తు మృతి చెందిన గొర్రెలకు ఒక్కదానికి 10 వేల రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు.50 సంవత్సరాలు దాటినా గొల్లకూరుమలందరికి నెలకు 5వేల రూపాయలు పింఛన్ ఇస్తామని, అటవీశాఖ అధికారులు అడవికి గొర్రెల మేకల మేత కోసం పోతే చిత్రహింసలకు గురిచేస్తున్నారు. జీవో 559,1016 లను పూర్తి స్థాయిలో అమలు పరుచాలని,పశువుల హాస్పిటల్ రెండు సంవత్సరాలుగా పాడి పశువులకు గాని గొర్రెల మేకలకు నట్టల నివారణకు మరియు ఇతర మందులు సరఫరా నిలిపివేశారు. వెంటనే అన్ని మందులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.పశువైద్యుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై 12న ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాకు గొల్లకురుమలు భారీ సంఖ్యలో తరలి రావాలని గొల్లకురుమలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జక్కరవి,ఉపాధ్యక్షులు కుక్కల అశోక్, జక్క వెంకటేశ్వర్లు, తోగరు కుమార్, కదారి బీరయ్య, కుక్కల రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి ముత్యాల కృష్ణ కుటుంబానికి ఆర్థిక చేయుత

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు06(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో శుక్రవారం రోజు బచ్చు కిషన్ 5000/-ల రూపాయల ఆర్థిక సహాయాన్ని కస్తూరి ముత్యాల కృష్ణ కుటుంబానికి అందచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి భాషబోయిన పద్మ పాపయ్య యాదవ్, నాయకులు భాష బోయిన పాపయ్య, భాష బోయిన సత్యనారాయణ, గణగాని శ్రీనివాస్, భాషబోయిన వెంకటయ్య, ఉప్పల నరసింహ, ఉప్పలయ్య, గణేష్, మహేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి భాష మియా



**చెన్నారావుపేట, 06డిసెంబర్ (తరంగాలు):** భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ భాష మియా అన్నారు.శుక్రవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత ముందుండాలని అన్నారు. యువత ప్రశ్నించడం నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, అంబేద్కర్ యువజన నాయకులు చిరుపాక ప్రవీణ్, చిలుపాక రాజశేఖర్, గుడెల్లి రవి, నమిండ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


# యువత రాజకీయాల్లో రాణించాలి

### యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన నాయకులకు అభినందనలు తెలిపిన డాక్టర్ పెరుమాండ్ల



**హనుమకొండ, 06డిసెంబర్,(తరంగాలు):** అవినీతి అక్రమాలతో కోరుకుపోయిన నేటి రోజుల్లో యువత నిజాయితీతో కూడిన క్రియాశీలక రాజకీయాల్లో రాణించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సూచించారు.ఇటీవలే జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులను శుక్రవారం ఆయన ఘనంగా సన్మానించారు.రాష్ట్ర జనరల్ సెక్రటరీలుగా గెలిచిన సాగర్,శ్వేత,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గెలిచిన నేహాల్ కు రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారా నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని అన్నారు.పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో యూత్ ముందుకు సాగాలని కోరారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా,సేవే మార్గంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో నడిచే విధంగా యువతీ యువకులను ప్రోత్సహించి వారిని చదువు,ఉద్యోగ,క్రీడా రాజకీయ రంగాలలో రాణించేటట్టు పనిచేయాలని కోరారు. యువ నాయకులు సాగర్,శ్వేత,నేహాల్ భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులుగా ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మండలంలోని తమ్మడపల్లి (ఐ )గ్రామం లో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళ అర్పించారు. ఈ కార్యక్రమంలో రడపాక డానియల్, రడపాక మోజు,మునిగాల ఎల్లయ్య, రడపాక కిష్టయ్య, రడపాక భాస్కర్, ఇలందుల జల్సన్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రత్నం గాడ్ ఆధ్వర్యంలో జోగిపేట లోనీ అందొల్ నియోజకవర్గం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వచించారు ఈ వేడుకలో BRSపార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజి ఎంపీపీ లు జోగు బాలయ్య, రామగౌడ్ BRS నాయకులు చాపల వెంకటేశం, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్ గారు .ప్రవీణ్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్, నాగిరెడ్డి, ఖాజా పాషా, దిలీప్ జైన్, బిర్ల శంకర్, నాయికొటి అశోక్, వుస నాగరాజు, షకిల్, ఎండీ గొరే, ఖలీల్, సాయిలు, సంతోష్, అల్మయిపేట మొగులయ్య, పరిపూర్ణం తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలి

### -శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు



**హైదరాబాద్, 06డిసెంబర్ (తరంగాలు ):** హైదరాబాద్ లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులుమర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తానని అన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

### -రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల
### -పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంటరాని తనంపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అనీ,రాజ నీతిజ్ఞుడు, న్యాయకోవిదుడు,ఆర్థిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం శ్రమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్,మెలిగ మహేష్,బండి నాగరాజు,అఖిల భారత ఎస్సీ/ఎస్టి హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ దేవదాస్, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య,ముళ్ళపూడి రాజేంద్ర కుమార్,దాసరి నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చింతా నాగరాజు,ఎస్.కె.చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు,ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఎస్.కె. బాషా, మాలోత్ కోటి నాయక్, జమాల్ సైదులు, మిరియాల వెంకటేశ్వర్లు,, ఎలకా రామస్వామి, కొత్తపల్లి శ్రీను, కొలపూడి ప్రవీణ్, సందీప్, వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా చేరవేయాలి





### -యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ,06డిసెంబర్,(తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు.శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్,ఐనవోలు మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్ లను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శాలువాతో సత్కరించి అభినందించారు.అనంతరం పలువురు నాయకులు జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ కు ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి,బొమ్మినేని రాకేష్ రెడ్డి,14 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా






**-పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తొర్రూర్ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసిన ఇరవై మూడు లక్షల యాభై వేల నిధులతో రెండు ట్రాక్టర్లు,పద్నాలుగు లక్షల నలభై నాలుగు వేల రూపాయలుతో కొనుగోలు చేసిన డోజర్,నూతన వాహనాలను పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాం డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు.పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, గజానంద్, తునం రోజా, బిజ్జలా మాధవి, కోఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, అధికారులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని కీర్తనకు మంత్రి కొండా సురేఖ సత్కారం

**తరంగాలు న్యూస్,06డిసెంబర్,చెన్నారావుపేట,**

వ్యాస రచన పోటీల్లో జిల్లా తృతీయ బహుమతి పొందిన కీర్తన గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ లను మంత్రి కొండా సురేఖ,కలెక్టర్ సత్య శారద,ఇతర అధికారులు కీర్తన స్పీచ్ కు ఫిదా అయ్యారు.మంత్రి,కలెక్టర్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి,వరంగల్ జిల్లా స్థాయి తృతీయ బహుమతి పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తనను అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సర్టిఫికెట్,మెమెంటో తో సత్కరించారు. కీర్తనను ప్రోత్సహించిన గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు,గజవెల్లి సుందర్ లను అభినందించారు.గత ఆదివారం రోజు ప్రజా పాలన ప్రజా విజయోత్సవం సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి పోటీలలో సీనియర్ విభాగంలో చెన్నారావుపేట మండల ప్రథమ స్థానాన్ని పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కీర్తన అదే రోజు సాయంత్రం



జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని పొందిందని హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.సర్టిఫికెట్,బహుమతి ప్రధాన కార్యక్రమం శుక్రవారం వరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారని తెలిపారు.బహుమతి ప్రధాన కార్యక్రమంలో కీర్తన తన ఉపన్యాసంతో మంత్రిని,కలెక్టర్ ను ఇతర ఉన్నతాధికారులను ఫిదా చేశారు.వరంగల్ అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలను గురించి చక్కగా వివరించారు.మండల స్థాయి పోటీలలో నీవే సీఎం అయితే ఏం చేస్తావు? అన్న అంశం పైన, జిల్లాస్థాయి పోటీలలో వరంగల్ అభివృద్ధికి నీవైతే ఏం చేస్తావు? అంశం పైన ఉపన్యాస పోటీలను నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన కీర్తనను గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు,గజవెల్లి సుందర్ లను మంత్రి కొండా సురేఖతో పాటు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి,డిఈఓ జ్ఞానేశ్వర్,జిసిడి ఓకొల్లూరి ఫ్లోరెన్స్,ఏఎంఓ ఉంద్రాతి సుజన్ తేజ, సిఎంఓకె.సుభాష్,జిల్లా విద్యాశాఖ ఎంఐఎస్ అండ్ ప్లానింగ్అధికారిటి.విజయ కుమార్ ,డిసిఇబి జిల్లా కార్యదర్శి గారె కృష్ణమూర్తి, వరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు,డిపిఆర్ఓ,ఇతర జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్,బేస్ బాల్ పోటీలకు హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

**తరంగాలున్యూస్,చెన్నారావుపేట,06డిసెంబర్:**

విద్యార్థులు,వ్యాయామ,సాఫ్ట్ బాల్,బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్నను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.వరంగల్ ఓ సిటీ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 17 సాఫ్ట్ బాల్ బాల,బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు కల్లెపు హరిప్రియ,బదావత్ ప్రశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు,వరంగల్ జిల్లా స్థాయి సీనియర్స్ బేస్ బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు ఆర్. స్పందన, డి.అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం తేజావత్ జయ తెలిపారు.రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 7,8,9 తేదీలలో ఆర్మూర్ లో జరుగుతాయని,రాష్ట్రస్థాయిబేస్ బాల్ పోటీలు జగిత్యాల జిల్లాలో ఈ నెల 7,8,9 తేదీలలో జరుగుతాయని ,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు స్పందన,అక్షిత,హరిప్రియ,ప్రశాంత్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను ఉపాధ్యాయులు సునీత,శశిధర్,సంతోష్ కుమార్, బాలాజీ రావు,ఉదయ్,సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి,జి సుందర్,కె.మాధవి,వర్ధల్లి సతీష్ కుమార్, రమాదేవి,హంస రామకృష్ణ,జూనియర్ అసిస్టెంట్ జాహెద్,క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర,



అభినందించారు. ఉపాధ్యాయురాలు స్వప్నను అభినందించిన హెచ్ఎం,ఉపాధ్యాయులు వరంగల్ ఓసిటీలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 17 సాఫ్ట్ బాల్ బాల,బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు కల్లెపు హరిప్రియ,బదావత్ ప్రశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు,వరంగల్ జిల్లా స్థాయి సీనియర్స్ బేస్ బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు ఆర్ స్పందన,డి.అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 7,8,9 తేదీలలో ఆర్మూర్ లో జరుగుతాయని,రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు జగిత్యాల జిల్లాలో ఈ నెల 7,8,9 తేదీలలో జరుగుతాయని,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు స్పందన,అక్షిత,హరిప్రియ, ప్రశాంత్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను ఉపాధ్యాయులు సునీత,శశిధర్, సంతోష్ కుమార్,బాలాజీ రావు,ఉదయ్,సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి,జి సుందర్,కె.మాధవి,వర్ధల్లి సతీష్ కుమార్,రమాదేవి,హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

**కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి**




**హనుమకొండ,06డిసెంబర్,(తరంగాలు ):**



మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయని, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కేయూ పాలక మండలి సభ్యురాలు,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్ డాక్టర్ కే అనితా రెడ్డి అన్నారు.అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం హన్మకొండలోని రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ లో మల్లికాంబ మనో వికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల మానసిక దివ్యాంగుల సమస్యలు అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాగ్ సొసైటీ చైర్ పర్సన్,కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కె అనితా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సమాజంలో కావాల్సిన గుర్తింపు, వారికి అవసరమైన నర్సింగ్ సేవలను ఈ పిల్లలకు ఏవిధంగా అందించాలని వివరించారు. రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ వారు మల్లికాంబ సంస్థకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ వసుధ,సుధాకర్,మధు, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు ప్రొఫెసర్ పద్మ, కళ్యాణ్,సిబ్బంది,పిల్లలు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

**6.43 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని,మేయర్ గుండు సుధారాణి**



**హనుమకొండ,06డిసెంబర్,(తరంగాలు ):**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 60 వ డివిజన్ వడ్డెపల్లిలో శుక్రవారం దాదాపు 6.43 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర్ మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపనలు చేశారు.రూ.కోటి నలభై మూడు లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం,ఐదు కోట్ల నిధులతో డివిజన్ అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒకే రోజు దాదాపు ఆరు కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.రానున్న రోజుల్లో అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందా చేస్తున్న నకిలీ పత్రికా విలేఖరి అరెస్ట్

**పాలేరు ఆర్సీ,06డిసెంబర్, తరంగాలు:**



అక్రమంగా ఇసుక దందా నిర్వహిస్తున్న నకిలీ విలేఖరి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామలింగారెడ్డి తెలిపారు.ఎస్ ఐ రామలింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురానికి చెందిన పుల్లూరు ప్రభాకర్ అలియాస్ కిరికిరి అనే వ్యక్తి (నిజం న్యూస్ ఆన్ లైన్ పేపర్) పెట్టుకుని నేను పత్రికా విలేకరిని అని,పోలీస్ అధికారులు అందరూ నాకు తెలుసునని ట్రాక్టర్ వాళ్ళని బెదిరిస్తూ ఇసుక వ్యాపారం అక్రమంగా చేస్తూ పోలీసులకు పట్టుబడగా పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.ఇలా విలేకరి పేరు చెప్పి చట్ట వ్యతిరేక పనులు చేసిన వారిపై చట్టపరంగా కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇలాంటి వారివల్ల అసలు పత్రికా విలేకరులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైనా,ఎంతటి వారైనా ఇలాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్ష అర్హులైతారని అన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో పాలన దక్షతను చూపుతున్న ప్రజా ప్రభుత్వం

**సింబల్ ఆఫ్ నాలెడ్జ్ అంటూ అంబేద్కర్ ను కీర్తించిన ఐక్యరాజ్య సమితి**

**డీసీసీ భవన్ లో అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**



**హనుమకొండ,06డిసెంబర్,(తరంగాలు):**
అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వం పరిపాలన దక్షతను చాటుతుందని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు అన్నారు.
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ జడ్పీ చైర్ పర్సన్ లకావత్ ధన్వంతి లు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం, ఉపాధి,రక్షణ,నివాసం,భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు,ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా నాయకులు, అభిమానులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ వాహనాలు నడిపే బాలల తల్లిదండ్రులకు హెచ్చరిక

**వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ**



**వరంగల్ ప్రతినిధి ,06డిసెంబర్ ,(తరంగాలు):**
వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేశారు.8 మంది మైనర్ బాలురను జువెనైల్ మేజిస్ట్రేట్ ఒకరోజు బాలల అబ్జర్వేషన్ హోమ్ కి పంపించారు.ఇకపై వాహనాలు నడిపే మైనరర్లను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం,వారి తల్లిదండ్రులకు కాన్సెలింగ్ చేయడం జరుగుతుందని వరంగల్ ట్రాఫిక్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ టీ సత్యనారాయణ తెలిపారు.లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (6) మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం 4500 రూపాయల చొప్పున జరిమాన విధించారని,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 27 మందిని హాజరు పరుచగా కండిమల్ల మురళి తండ్రి కుమారస్వామి వయస్సు.38,వృత్తి. కూలీ ఖిలా వరంగల్ కు ఒక రోజు సామాజిక సేవ శిక్ష పడగా వరంగల్ తహశీల్దార్ వద్దకు పంపి మిగతా 26 మందికి 32,300 రూపాయల జరిమాన విధించినట్లు తెలిపారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 6 మంది వాహన దారులకు మెజిస్ట్రేట్ కె రాజశేఖర్ రెడ్డి 5000రూపాయల జరిమానా విధించారు, డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 19 మంది వ్యక్తులను హాజరు పరుచగా పల్లకొండ రాజేందర్,ముప్పు సుధాకర్ లకు రెండు రోజుల కమ్యూనిటీ సర్వీస్ గురించి హన్మకొండ మున్సిపాలిటీ ఆఫీస్ కు పంపి మిగతా 17 మందికి 20,300 జరిమానా విధించారని అన్నారు.కాజిపేట్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 15 మందికి 15,000 రూపాయల జరిమాన విధించారని తెలిపారు.వరంగల్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్ ల పరిధిలో శుక్రవారం 37 మంది మైనర్ బాలురకు ఒక రోజు జ్యూవెనల్ హోమ్ కి పంపనైనది,డ్రంకెన్ డ్రైవ్ కేస్ లో పట్టుబడిన 59 మందికి 63,600 జరిమానా విధించారు,లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన 12 మంది వహణదారులను 9,500రూపాయల జరిమాన విధించారని ఏసీపీ తెలిపారు.

## భారతరత్న అంబేద్కర్ కు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు



**ఖమ్మం,06డిసెంబర్,(తరంగాలు):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పార్టీ జిల్లా అధ్యక్షులు,శాసనమండలి సభ్యులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళు లర్పించారు,దేశానికి ఆయన చేసిన సేవల్ని కొనియాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు జై భీమ్ జై భీమ్,జై తెలంగాణ జైజై తెలంగాణ,జోహార్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జోహార్ జోహార్,సాధిస్తాం సాధిస్తాం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు‌శీలంశెట్టి వీరభద్రం,బెల్లం వేణు,గుండ్లపల్లి శేషగిరిరావు,పగడాల నరేందర్,సుబ్బారావు, లింగబోయిన సతీష్,ఉమా మహేశ్వర్,భారతమ్మ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# బ్యాంకులో బంగారం ఎత్తుకెళ్లిన దొంగల ముఠా అరెస్ట్







**-చోరీకి పాల్పడిన యూపీ,మహారాష్ట్రకు చెందిన ఏడుగురు ముఠా సభ్యులు**
**-పోలీసుల అదుపులో ముగ్గురు,పరారీలో ప్రధాన నిందితుడు సహ నలుగురు**
**-కోటి 80 లక్షల విలువ గల 2కిలోల 520గ్రాముల బంగారం,కారు, పదివేలు నగదు స్వాధీనం**
**-వెల్లడించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ ప్రతినిధి ,06డిసెంబర్,(తరంగాలు):**
గత నెల 18వ తేది అర్థరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్,మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా,ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు.పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబ్కె లక్షల నాలగువేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు,ఒక కారు,పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. అర్షాద్ అన్సారీ,తండ్రి పేరు అన్సారీ ఆహ్మద్, వయస్సు 34,షేహవాజ్‌పూర్,బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2.షాఖీర్‌ఖాన్ ఆలియాస్ బోలెఖాన్,తండ్రి పేరు నవాబ్ ఖాన్,వయస్సు 28, బుడాన్ తాలుకా,ఉత్తరప్రదేశ్ రాష్ట్రం 3.హిమాన్ను బిగాం చండ్ జాన్వర్,తండ్రిపేరు బిగాం చంద్, వయస్సు 30,మోటల గ్రామం,తాలుకా,బుల్దనా జిల్లా,ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా. ప్రస్తుతం పరారీలో వున్న నిందితుల వివరాలు: మహమ్మద్ నవాబ్ హసన్,తండ్రి పేరు జకీర్ అలీ, వయస్సు 39,కక్రలా గ్రామం,బదౌన్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2.అక్షయ్ గజానన్ అంబోర్, తండ్రి పేరు గజానన్,వయస్సు 24,సైగావ్ గ్రామం, చికిల్లి తాలుకా,మహరాష్ట్ర. 3.సాగర్ భాస్కర్ గోర్, తండ్రి భాస్కర్ గోర్,వయస్సు 32,పున్కె మోటాల గ్రామం,బుల్దానా జిల్లా,మహరాష్ట్ర. 4.సాజిద్ ఖాన్, తండ్రిపేరు జకీర్ అలీ ఖాన్, వయస్సు 35,కక్రలా గ్రామం,బడాయు జిల్లా,ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుర్తించబడ్డారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు,పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠాగా ఏర్పాడ్డారు.పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల క్రిందట ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుండే బ్యాంక్‌లు,బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు.అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్,మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితులతో కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు.వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు.ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది.సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్ బి ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్దపడ్డారు.ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెల్లవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడ్కైన హిమాష్ను డ్కైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతానికి చేరుకున్నారు.అనంతరం కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు.అనంతరం మిగితా అరుగురు నిందితులో పంట పొలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకొని అక్కడ వున్న కిటీకిని నిందితులు తొలగించి బ్యాంక్ లోనికి చోరబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరీటీ అలారంతో పాటు,సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలాగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి,స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకొని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తుకెళ్లారు. చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకొని నిందితులు చోరీ సొత్తును ఏడు సమాన వాటాలుగా పంచుకున్నారు.నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు విడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగివెళ్ళిపోయారు.ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య,సిసిఎస్ ఏసిపి భోజరాజు,నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల అధ్వర్యంలో పదికి పైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితులను పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,ఏసిపిలు నర్సయ్య, భోజరాజు,కిరణ్‌కుమార్,ఆత్మకూర్,రఘునాథ్‌పల్లి, సిసిఎస్,వర్ధన్నపేట,పాలకుర్తి,నర్మెట్ట,టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్,శ్రీనివాసరెడ్డి,బాలాజీ వరప్రసాద్, శివకుమార్,రఘుపతి రెడ్డి,శ్రీనివాస్‌రావు, మహెందర్ రెడ్డి,అబ్బుయ్య,పవన్‌కుమార్,విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్‌ఐలు,ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# డిసెంబర్ 6 ప్రపంచానికి వెలుగు దూరమైన రోజు

**-అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు.**
**-పెరుపల్లి గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఘనంగా 68వ వర్ధంతి**



**ఖమ్మం,06డిసెంబర్,తరంగాలు:**
అంబేద్కర్ యువజన సంఘం,ప్రజా,కుల,సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి మండలం పేరేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ 68వ వర్ధంతి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ చైర్మన్,దామల సత్యం .పాల్గొని పూలమాలతో ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ నేడు ప్రపంచానికి వెలుగు దూరమైన రోజు అని ఈరోజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల మధ్య చిచ్చుపెట్టి రిజర్వేషన్లకు ఎత్తివేయాలని ఆలోచనతో ఉన్నారని,దళితులు మేల్కొని రిజర్వేషన్లను రక్షించుకోవాలని తెలిపారు.సూర్యచంద్రులు ఉన్నంత వరకు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని ప్రతి ఒక్క యువత వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, దామల రామారావు,దామల వెంకన్న, పప్పుల ప్రవీణ్,పప్పుల శ్రీను,కొప్పుల రామకృష్ణ, కందుల ప్రసాద్, రావురిశ్రీను,మల్లెల నాగేశ్వరరావు, భానోతి వీరభద్రు రాయల శ్రీను, భానోత్ నెహ్రూ నాయక్,రాజయ్య,రాజు,స్కూల్ టీచర్స్, విద్యార్థులు,గ్రామ పెద్దలు,కుల పెద్దలు,మహిళలు పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.